# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 302 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ గురువారం 20 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-




### రుషికొండ భవనాలపై చంద్రబాబు

# కీలక నిర్ణయం..!?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో రుషికొండ నిర్మాణల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. విశాఖ రుషికొండలో జగన్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ భవనాల పైన రాజకీయంగా దుమారం కొనసాగుతోంది. ఈ నిర్మణాలు సొంతంగా వినియోగం కోసం చేసారంటూ టీడీపీ ఆరోపిస్తోంది. పూర్తిగా ప్రభుత్వ భవనాలుగానే నిర్మాణం జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ సమయంలో ఈ భవనాల వినియోగం పైన చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. విజయవాడలో సంచలనం..వైసీపీ నేత శిరోముండనం రుషికొండపై ఏం చేద్దాం రుషికొండలో రూ 500 కోట్లతో జగన్ ప్రభుత్వం నిర్మాణాలు చేసింది. మూడు భారీ భవనాలను నిర్మించింది. ఆ భవనాలను టీడీపీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సందర్శించారు. భవనంలో విలాసవంత మైన నిర్మాణాలు, ఫర్నీచర్, సౌకర్యాల పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. భారీ ఖర్చుతో వీటిని సమకూర్చినట్లు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వీటి నిర్మాణం కోసం ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసారని టీడీపీ ఆరోపిస్తోంది. వైసీపీ ముఖ్యనేతలు మాజీ మంత్రి రోజా ఇవి టూరిజం శాఖ పరిధిలో ప్రభుత్వ భవనాలుగా నిర్మాణాలు జరిగాయని స్పష్టత ఇచ్చారు. తాజా ప్రతిపాదనలు ఇక, వైసీపీ హాయంలో నిర్మించిన మిగతా 2లో..

### ఇంటర్ విద్యార్థులకు

# ప్రభుత్వం గుడ్‌న్యూస్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమూలంగా మార్చేస్తోంది. పథకాల పేర్లు మార్పు చేస్తోంది. ఉప ముఖ్యమంత్రిగా పవన్ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువు తీరనుంది. ఇదే సమయంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మిగతా 2లో..

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా

# పవన్ కళ్యాణ్ బాధ్యతలు

*విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సందడి*

*రెండు ఫైళ్లు మీద సంతకాలు చేసిన పవన్ కళ్యాణ్*

*పవన్ కళ్యాణ్‌కి మంత్రులు, నాయకులు, అధికారుల శుభాకాంక్షలు*



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, గ్రామీణ రక్షిత మంచినీటి పథకం, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా కొణిదల పవన్ కళ్యాణ్ బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పార్టీ కార్యాలయం నుంచి నేరుగా క్యాంపు కార్యాలయానికి చేరుకోగా అక్కడ వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ నాయకులు మిగతా 2లో..

### కాంగ్రెస్‌లో

# వైసీపీ విలీనం ?



**ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**కూటమి పై ఆసక్తికర వ్యాఖ్యలు**

2

### జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియను

# వేగవంతం చేస్తాం

**రాష్ట్రానికి 2019-24లో 20.6లక్షల గృహాలు మంజూరైతే 6.8లక్షల ఇళ్ళనే పూర్తి చేశారు**

**13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేకపోయారు**

**5లక్షల ఇళ్ళు పనులే మొదలుకాలేదు**

**గృహ నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం చేసింది**

**2014-19లో యూనిట్ విలువ రూ.2.5లక్షలుంటే దాన్ని రూ.1.80 ల.కు తగ్గించారు**

**2014-19లో రాష్ట్ర స్వంత నిధులతో 4.43 లక్షల ఇళ్ళు నిర్మిస్తే వాటికి 933 కోట్ల రూ.ల పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొట్టింది**

**గత ప్రభుత్వం గృహనిర్మాణానికి అనువుగాని స్థలాలను సేకరించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది**

**దానిపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం**

**దారితప్పిన గృహనిర్మాణ వ్యవస్థను గాడిలోపెట్టి సకాలంలో ఇళ్ళు నిర్మించి ఇస్తాం**

**రాష్ట్ర గృహనిర్మాణ, సమచార శాఖ మంత్రి కె.పార్థసారథి**



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : గృహ నిర్మాణ పథకాల విషయంలో అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం కలిగించిందని అంతేగాక 2019-2024 కాలంలో రాష్ట్రానికి 20 లక్షల 60 వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు కె.పార్థసారిధి అన్నారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లా డుతూ గత ప్రభుత్వ హయాం 2019-204 కాలంలో రాష్ట్రానికి 20లక్షల 60వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని 13.8 లక్షల మిగతా 2లో..

# "ప్రజాదర్బార్"కు బారులు తీరుతున్న ప్రజలు!



## ప్రత్యేక యంత్రాంగంతో సమస్యల పరిష్కారానికి లోకేష్ కృషి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**

వైసీపీ పాలనలో అన్ని విధాల నష్టపోయ సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజలు యువనేత లోకేష్ ప్రారంభించిన "ప్రజాదర్బార్" కు జనం పోటెత్తుతున్నారు. ఉండవల్లి నివాసంలో మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించుకునేందుకు వేకువజాము నుంచే ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతున్నారు. లోకేష్ వద్దకు వెళితే తమకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో మంగళగిరి ప్రజలు ఆయనను కలిసి సమస్యలు విన్నవిస్తున్నారు. బుధవారం నాడు నిర్వహించిన ప్రజాదర్బార్ కు నియోజకవర్గం నుంచే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరి సమస్యను ఓపిగ్గా వింటున్న లోకేష్ యంత్రాంగం ద్వారా ఆయాశాఖలకు రిఫర్ చేసి పరిష్కారం చూపుతున్నారు. తన కుమార్తెకు వికలాంగ పెన్షన్ మంజూరుచేయాలని మంగళగిరికి చెందిన కే.శ్రీలక్ష్మీ మిగతా 2లో..

### కవితకు మరింత

# కష్టాలు !



**వదలని ఢిల్లీ లిక్కర్ కేసు**

2

### రైతులకు మోడీ

# సర్కారు గుడ్‌న్యూస్

**14 పంటలకు మద్దతు ధర పెంపు**



**న్యూఢిల్లీ:** దేశంలోని రైతులకు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఖరీఫ్‌లో 14 రకాల పంటలకు కేంద్రం కనీస మద్దతు ధరలు పెంచింది. వరికి 117 రూపాయలను పెంచుతూ కేంద్ర కేబినేట్ నిర్ణయం తీసుకుంది. మద్దతు ధర పెంపుతో క్వింటాల్ ధాన్యం ధర 2,300 రూపాయలకు చేరింది. వరితో పాటు పత్తి, రాగి, మొక్క జొన్న, జొన్నపంటలకు మద్దతు ధర (%మీస్రా%)ని పెంచినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. పెసరపప్పుతో షుగర్, హైబీపీ, అధికబరువు సమస్యలకు చెక్.. ఇంకా ఆరోగ్య ప్రయోజనాలివే పంట ఉత్పత్తి ధరకు పెంచిన ఎమ్మెస్పీ కనీసం 1.5శాతంగా ఉన్నట్లు చెప్పారు. దీంతో పాటు గుజరాత్, తమిళనాడులో మొత్తం మిగతా 2లో..

### విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా

# యుద్ధ ప్రాతిపదిన చర్యలు

**రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో ఏమాత్రం అంతరాయం లేకుండా యుద్ధ ప్రాతిప దిన పునరుద్ధరణ పనులను చేపట్టాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలు, ఈదురుగాలుల వల్ల వివిధ ప్రాంతాల్లో కూలిన కరెంటు మిగతా 2లో..

# ఏపీలో ఐఏఎస్‌ల బదిలీ



2

### గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై

# ఉక్కుపాదం మోపుతాం

**రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గంజాయి, డ్రగ్స్ విచ్చల విడి వినియోగంపై మరియు అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.19 గంటల సమయంలో అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను విచ్చల విడిగా వినియోగించడం జరుగుచున్నదని, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు ఒక టాస్కుఫోర్సును కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలు శాంతి భద్రత విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అటు వంటి సమస్యలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని, ఆ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తామన్నారు. పోలీస్ శాఖ పరంగా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు, చాలా పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేకుండా మిగతా 2లో..

### రాజ్యసభకు

# మెగాస్టార్ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

మెగాస్టార్ చిరంజీవి తిరిగి రాజకీయాల్లోకి రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారా అంటే అవుననే అంటున్నాయి సినీ వరాలు. తమ్ముడు పవన్ కల్యాణ్ జనసేన స్థాపించి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధిం మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## భద్రత గాలికి!

రైలు ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా కొట్టుమిట్టాడుతోంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, బుల్లెట్ ట్రైన్స్, అమృత్ స్టేషన్స్ అంటూ... ప్రధాని మొదలు ఛోటా మోటా నేతల వరకూ తమ హయాంలో రైల్వేలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లామంటూ చంకలు గుద్దుకుంటూంటారు. రైల్వే ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతూ..ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తూ...అభివృద్ధి పేరుతో ప్రచారార్భాటం చేస్తున్నారు. అంతలోనే... ఢకొట్టే రైళ్లు..పల్టీ కొట్టే బోగీలు...గాలిలో కలిసిపోయే ప్రాణాలు, క్షతగాత్రుల ఆర్తనాదాలు, మిన్నంటే రోదనలు, హృదయ విదారక దృశ్యాలు... ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనాల తరువాత అతి పెద్ద రైల్వే వ్యవస్థ కలిగిన భారత్‌లో నిత్యం ప్రమాదాలెందుకు జరుగుతున్నాయి? ప్రకృతి విపత్తులు, టెర్రరిస్ట్ దాడులు లాంటివి జరిగినప్పుడు శాటిలైట్ సంకేతాల ఆధారంగా అనేక దేశాలు క్షణాల్లో దారిమళ్లిస్తూ... ప్రయాణికుల భద్రతకు భరోసానిస్తుంటే... మన దేశంలో ఈ దుస్థితి ఎందుకు? ప్రతి రోజూ రెండున్నర కోట్ల మంది ప్రయాణికులను, 33 లక్షల టన్నులకుపైగా సరుకులను 22 వేలకుపైగా రైళ్లు గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. సామాన్యుడు ప్రయాణించే జనరల్ బోగీలు, స్లీపర్లు కుదించేస్తూ... ఎసి బోగీలు, ట్రైన్లు పెంచేస్తున్నారు. రైల్వే వ్యవస్థను మరింత ఆధునీకరించి, సామాన్యులకు భద్రత, భరోసాతో కూడిన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లోపించడం విస్మయకరం. గత పదేళ్ల మోడీ పాలనలో లక్ష కోట్లు కేటాయించిన అహ్మదాబాద్-ముంబై బుల్లెట్ రైళ్లు పరుగులు దీస్తున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు దేశంలో ఎక్కడ ప్రారంభమైనా స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ అక్కడికి వెళ్లి, ఘనంగా జెండా ఊపుతారు. వాటి గరిష్ట వేగానికి తగినట్టు ట్రాకుల ఆధునీకరణకు మాత్రం మరో ఐదారేళ్లు పడుతుందట. ఈ బుల్లెట్ రైళ్లు, వందే భారత్‌లో టిక్కెట్లు ఇంచుమించు విమాన ఛార్జీలకు సరిసమానంగా ఉంటూ సామాన్యుడికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ఇదే సమయంలో ప్రయాణికుల భద్రత నానాటికీ తీసికట్టుగా మారింది. 2014 నుంచి ప్రతి నెలా సగటున 11 రైల్వే ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ఏడాది జూన్ 2న ఒరిస్సాలోని బాలాసోర్‌లో జరిగిన ప్రమాదంలో 296 మంది ప్రాణాలు కోల్పోగా, 900 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. తాజాగా జరిగిన కాంచనగంగా ప్రమాదంలో మృతుల సంఖ్య 10కి పెరిగింది. 40 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమాదాలకు రైల్వే భద్రతపై ఉదాసీనతే ప్రధాన కారణంగా ఉంటోంది. ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లు ఢకొనకుండా రక్షణ కల్పించే ట్రైన్ యాంటీ కొలిజియం సిస్టమ్ (కవచ్) మన దేశానికి ఉంది. దేశవ్యాప్తంగా లక్ష కిలోమీటర్లకుపైగా రైల్వే ట్రాక్‌లు ఉంటే, వాటిలో 1500 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌లపైనే ఆ వ్యవస్థను అనుసంధానం చేశారు. ఈ ఏడాది చివరికి మూడు వేల కిలోమీటర్లకు అందుబాట్లోకి వస్తుందని తాజాగా ప్రకటించారు. అంటే మిగతా 97 వేల కిలోమీటర్లలోన వెళ్లే రైళ్లలో ప్రయాణికుల భద్రతకు భరోసా ఇచ్చేదెవరు? రైల్వే భద్రతపై మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని 2022 కాగ్ ఎండగట్టింది. రైల్వే ట్రాక్‌ల ఇన్‌స్పెక్షన్లు 50 శాతం జరగడం లేదు. దెబ్బతిన్న పట్టాల స్థానంలో కొత్త పట్టాల ఏర్పాటుకు బడ్జెట్‌లో భారీగా కోత విధించారు. 26 శాతం ప్రమాదాలకు కొత్త పట్టాలు ఏర్పాటు చేయకపోవడమే కారణం. రైల్వేల్లో 2.74 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్న దృష్టే లేదు. రైల్వే వ్యవస్థలో అతి కీలకమైన పాత్ర పోషించే లోకోపైలట్ పోస్టులు సైతం భర్తీ చేయడం లేదు. ఉన్నవారిపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతోంది. 12 గంటలకు మించి డ్యూటీలు వేయకూడదన్న నిబంధనలను సైతం తుంగలో తొక్కి డ్యూటీలు వేస్తున్నారు. ఇక గ్యాంగ్‌మెన్ పోస్టులు, సిగల్ వ్యవస్థ ఆధునీకరణ, ట్రాక్‌ల రెన్యువల్, మెయింటెనెన్స్, ఇన్‌స్పెక్షన్ తదితర పనుల న్నింటినీ గాలికొదిలేశారు. దీనిఫలితంగానే తరచూ భారీ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణ ప్రయాణికుల భద్రతకు, సౌకర్య వంతమైన ప్రయాణానికి పూచీ పడాల్సింది, అందుకు అనుగుణంగా రైల్వే వ్యవస్థను తీర్చిదిద్దాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# జపం ఎందుకు ఎలా చేయాలో తెలుసా??



ఒకప్పుడు మనిషి జీవితాన్ని ఎంతో ఉన్నతంగా, క్రమశిక్షణగా ఉంచిన వాటిలో ధ్యానం చేయడం, జపం చేయడం ప్రముఖ పాత్ర వహించాయి. ప్రస్తుత కాలంలో ఉన్న వేగవంతమైన జీవితంలో ఈ జపాన్ని, ధ్యానాన్ని చేసేవాళ్ళు చాలా తక్కువ ఉన్నారని చెప్పాలి. అయిదు నిమిషాలు పాటు కుదురుగా ఉండలేని వాళ్ళు ఎందరో ఉన్నారు. ఇలా కుదురుగా ఉండలేకవడమనే సమస్య వల్ల జీవితంలో నిర్వహించాల్సిన ఎన్నో పనులలో కూడా విఫలం అవుతూ ఉంటారు. వీటికి పరిష్కారంగా అందరికీ అందుబాటులో ఎలాంటి ఆర్థిక భారం లేకుండా చేసుకోదగినది జపం. ఈ తరానికి ఈ మాట ఆశ్చర్యంగా అనిపించినా ఇదే గొప్ప పరిష్కారం. జపం అంతే ఒక దేవతా మంత్రాన్ని పదే పదే ఉచ్చరిస్తూ ఆ మంత్రంలోని వైబ్రేషన్ ను సొంతం చేసుకోవడం. నిజానికి ఇది కాస్త ఓపికతో కూడుకున్నది అయినా దాన్ని సాధించిన తరువాత పలితం మాత్రం చెప్పలేనంత గొప్పగా ఉంటుంది. జపం కూడా చేసే విధానాన్ని బట్టి దాని పలితాన్ని ఇస్తుంది. అందరికీ అనుకూలమైన ప్రాంతం ఇల్లు. ఇంట్లో ఎంత జపం చేస్తే అంత ఫలితాన్ని ఇస్తుంది. ఇక భారతీయ సాంప్రదాయంలో నదులు ఒక భాగం. వీటిని ఎంతో పవిత్రంగా చూస్తారు భారతీయులు. అలాంటి నదిలో చెసే జపం రెట్టింపు ఫలితాన్ని ఇస్తుంది. దేవతా స్వరూపంగా చూసే జంతువులలో ఆవు ఎంతో గొప్పది. అలాంటి ఆవుల నిలయమైన గోశాలలో జపం వందరెట్లు పలితాన్ని ఇస్తుంది. యాగశాలలో చేసే జపం అంతకుమించి ఫలితాన్నిస్తుంది . ఇక దేవుళ్ళు స్వయంభువు గానూ, ప్రతిష్టగానూ కొలువై ఉన్న పుణ్యతీర్థాలలోను, దేవతాసన్నిధి లోనూ చేస్తే పదివేలకోట్ల రెట్లు ఫలితాన్ని ఇస్తుంది. అన్నిటికీ మించి ఆ పరమేశ్వరుడి సాన్నిధ్యంలో అంటే శివాలయంలో జపం చెస్తే అనంతమైన ఫలితాన్ని ఇస్తుంది. అలాగే జపాన్ని కూడా వివిధ రకాలుగా అంటే వివిధ అసనాలలో చేయడం వల్ల కూడా ఫలితాలు వేరుగా ఉంటాయి. వెదురు తడకపై కూర్చుని చేస్తే దారిద్ర్యము సంభవిస్తుంది కాబట్టి ఎప్పుడూ ఇలా చేయకూడదు. రాతిపై కూర్చుని చేస్తే రోగాలు వస్తాయని అంటారు. అందుకే రాతిమీద కూర్చుని చేయకూడదు. నేలపై కూర్చుని చేస్తే ధుఖము కలుగుతుంది. మనిషి జీవితానికి ప్రశాంతత పోగొట్టేది దుఃఖమే. ఆందుకే దీనికి దూరంగా ఉండాలి. కొయ్యపీటపై కూర్చుని జపం చేస్తే దౌర్భాగ్యము కలుగుతుంది. గడ్డితో చేసిన చాపపై కుర్చీని జపం చేస్తే చిత్తచాపల్యము కలుగుతాయి. అంటే మనసు నిలకడగా ఉండదు. జింక చర్మము పై కూర్చుని చేస్తే జ్ఞానసిద్ధి కలుగుతుంది. చాలామంది యోగులు, సన్యాసులు దీనిపైనే జపం చేస్తారు. వ్యాఘ్ర చర్మం(పులి తోలు)పై కూర్చుని జపం చేస్తే మోక్షము సిద్ధిస్తుంది. ఎంతో గొప్ప మహర్షులు పులిచర్మం పై జపం చేస్తారు. వస్త్రాన్నీ పరచుకుని దానిమీద కూర్చుని జపం చేస్తే డబ్బు సమకూరి ఆర్థిక సమస్యలు తగ్గుముఖం పడతాయి. పేముతో అల్లిన ఆసనం మీద కూర్చుని జపం చేస్తే ఎంతో రోగాలతో సతమతం అవుతున్న వారికి ఆ రోగాలు నివారణ అవుతాయి. ధుఖాలు పొగొట్టుకొవడానికి -కంబళి పైన కూర్చుని జపం చేసుకొవాలి. అలాగే ధర్భలతో చేసిన ఆసనంపై కూర్చుని జపము చేసినా పుష్టిని కలుగిస్తుంది. ఒకప్పటి కాలంలో వందేళ్ళు చేసిన జపానికి కలిగే పలితం ఇప్పటి కాలంలో ఒక గంట కూర్చుని జపం చేస్తే దాని పలితం ప్రస్తుత మనిషి జీవితాన్ని ఎంతో గొప్ప మార్పులోకి తీసుకెళ్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ జపం చేయడం అలవాటు చేసుకుంటే జీవితం సమస్యల నుండి బయటపడుతుంది.

# లోహంతో చేసిన తాబేలు ఇంట్లో ఈ దిక్కున ఉంచితే అదృష్టం!




తాబేలును చాలామంది ఇళ్లలో పెంచుకునేవారు. కొన్నేళ్ల క్రితం ఇళ్లలో బావులున్నప్పుడు అందులో తాబేలు పెంచేవారు. ఇప్పుడు కూడా అడపా దడపా గ్రామాలలోని ఇళ్లలోని బావుల్లో తాబేలు ఉండటం చూడచ్చు. కానీ కాలం గడిచేకొద్ది ఇలాంటి ప్రాణులను పెంచుకోవడం చట్టవిరుద్ధం అయింది. అటవీ అధికారులు యాక్షన్ తీసుకుంటారు కూడా. అయితే ఆర్థిక స్థితి బాగుండాలని చాలామంది లోహంతో చేసిన తాబేలును ఇంట్లో ఉంచుతుంటారు. ఏ దిశలో లోహపు తాబేలు ఉంచితే మంచిది? ఆర్థిక సమస్యలు పోయి అదృష్టం కలిసిరావాలంటే ఎక్కడ ఉంచాలి? తెలుసుకుంటే..

వాస్తు ప్రకారం ఇళ్లలో ఏ ప్రదేశంలో ఏ వస్తువు ఉంటే మంచిదో చెబుతారు. అలా చేయడం వల్ల నిజంగానే ఇంట్లో మార్పులు వస్తాయి. తాబేలును విష్ణువు అవతారంగా భావిస్తారు. కూర్మావతారం అని కూడా అంటారు. అందుకే తాబేలు ఇంట్లో ఉంటే విష్ణుమూర్తి ఉన్నట్టే. లోహపు తాబేలును ఇంట్లో ఉంచిదే విష్ణుమూర్తి కరుణ లభిస్తుంది. లోహపు తాబేలును ఇంటికి తెచ్చాక ఉట్టిగానే ఉంచకూడదు. దాన్ని నీటితో నింపిన పంచలోహపు గిన్నె లేదా ప్లేటులో ఉంచాలి. తాబేలు నీటిలోనే జీవిస్తుంది కాబట్టి ఇలా చేయడం మంచిది. ఇక లోహపు తాబేలును ఇంట్లో ఇత్తర దిశలో ఉంచడం మంచిది. తాబేలును అంట్లో ఉంచుకునేవారి ఆరోగ్యం చక్కగా ఉంటుంది. అనారోగ్యాలుంటే నయమవుతాయి. వ్యక్తిత్వపరంగా కూడా మెరుగవుతారు. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. దీని కారణంగా విజయాలు సాధిస్తారు. ఉత్తర దిశలో పంచలోహపు తాబేలు ఉంచడం వల్ల ఇంట్లో డబ్బుకు లోటు ఉండదు. డబ్బు సంపాదనకు తగిన మార్గాలు కూడా లభిస్తాయి. కుటుంబంలో సంతోషం నెలకొంటుంది. ఇంట్లో నెగిటివ్ ఎనర్జీ ఉన్నా, ఎప్పుడూ ఇంట్లో కలతలు, గొడవలు, ఏదో ఒక సమస్య ఉంటున్నా పంచలోహపు తాబేలు ఉంచడం మంచిది. ఇది ఇంటికి సానుకూల శక్తిని చేకూరుస్తుంది.

# భక్తి వాయిస్

### పూజాగదిలో ఈ నాలుగు

## విగ్రహాలు పెట్టకండి!



పూజాగదిలో కొన్ని దేవుని విగ్రహాలు, ఫోటోలు ఉంచకూడదని మత గ్రంథాలలో పేర్కొనబడింది. పూజాగదిలో ఏ దేవుడి విగ్రహం పెట్టకూడదు..? హిందూ మతంలోని ప్రతి ఇంట్లో, పవిత్ర స్థలంలో పూజాగది ఉంటుంది. ఈ దేవా కోనేరులో వివిధ రకాల దేవుళ్ళ, దేవతల విగ్రహాలు, ఫోటోలు ఉంచుతారు. కొన్ని ఇళ్లలో పవిత్రమైన మత పుస్తకాలు కూడా ఉంటాయి. కానీ, దేవుని గదిలో కొందరు దేవుళ్ల విగ్రహాలు లేదా ఫొటోలు పెట్టకూడదని మీకు తెలుసా..? ఈ విగ్రహాలను ఇంట్లో ఉంచడం వల్ల ప్రతికూల ప్రభావం ఉంటుంది. దేవుడి గదిలో ఏ దేవుడి విగ్రహం లేదా ఫోటో పెట్టకూడదో తెలుసుకుందాం.

**భైరవనాథుడు :** మత గ్రంథాల ప్రకారం, భైరవనాథుడు శివుని ఉగ్ర అవతారంగా పరిగణిస్తారు. ఈ శివరూపాన్ని కాల భైరవ అని కూడా అంటారు. శివం యొక్క ఉగ్ర రూపం కనుక మనం ఈ విగ్రహాన్ని ఇంటి బయట మాత్రమే పూజించాలి. దేవుని గదిలో కాలభైరవ విగ్రహాన్ని ఉంచరాదు.

**మహంకాళి :** మత గ్రంథాల ప్రకారం, మహంకాళిని పార్వతి దేవి యొక్క ఉగ్ర రూపంగా పరిగణిస్తారు. మహాకాళి పార్వతీ దేవి యొక్క అత్యంత భయంకరమైన రూపం. దేవుడి గదిలో కాళీమాత విగ్రహాన్ని లేదా ఫోటోను ఉంచి పూజిస్తే ఇంట్లోనూ, మన జీవితంలోనూ ప్రతికూలత ఎక్కువవుతుంది. దీంతో ఇంట్లో కూడా అశాంతి పెరుగుతుంది. మీ ఇంట్లో సుఖశాంతులు కలగాలంటే దేవుడి గదిలో ఇలాంటి ఫోటో పెట్టకూడదు.

**శని దేవుడు :** శనిదేవుడు న్యాయదేవతగానూ, కార్యానికి తగిన ఫలాలను ఇచ్చేవాడుగానూ ప్రసిద్ధి చెందాడు. శనిదేవుని దుష్టదృష్టి వల్ల ఎవరైనా ఇబ్బందుల్లో పడతారని జ్యోతిష్యశాస్త్రంలో చెప్పబడింది. కాబట్టి శనిదేవుని విగ్రహాన్ని ఇంట్లో ఉంచకూడదు.

**రాహు-కేతు :** శాస్త్రం ప్రకారం రాహువు,కేతువులను ఛాయా గ్రహాలు అంటారు. ఎక్కువగా ఈ గ్రహాలు మానవులకు హానికరమని చెబుతున్నారు. అందుకే రాహు, కేతువుల విగ్రహాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ గదిలో పెట్టకూడదు. రాహు - కేతువులను ఎప్పుడూ ఇంటి బయట మాత్రమే పూజిస్తారు.

పూజా గదిలో పాటించవలసిన నియమాలు:

స్త్రీలు స్నానం చేసిన తర్వాత తడి జుట్టుతో దేవుని గదిలోకి ప్రవేశించకూడదు. స్నానం చేయకుండా దేవుని గదిలోకి ప్రవేశించకూడదు. దేవుని గదిలో భోజనం చేయవద్దు, మద్యం సేవించవద్దు దేవుని గదిలో నిద్రించవద్దు. దేవుని గదిలో అపరిశు భ్రమైన బట్టలు ఉంచవద్దు. చెప్పులు ధరించి దేవుని గదిలోకి ప్రవేశించవద్దు. దేవుని గదిలోకి మాంసం ఆహారాన్ని తీసుకోవద్దు. ఇవి మాత్రమే కాదు, ఇంకా చాలా నియమాలు ఉన్నాయి.

# తల్లులూ తస్మాత్ జాగ్రత్త..



మెదడుశరీరంలోని మిగిలిన భాగాల మాదిరిగానే మనం తినే ఆహారం నుంచి పోషకాలను గ్రహిస్తుంది. సరైన ఆహారం మెదడు పనితీరును మెరుగ్గా ఉంచుతుంది. అందుకే చిన్నతనంలో పిల్లల అధిక పోషకాలున్న ఆహారాన్ని అందించడం చాలా ముఖ్యం. అయితే కొన్ని ఆహారపదార్థాల పిల్లల మెదడుపై ప్రభావం చూపుతాయి. వారి ఎదుగుదలను దెబ్బతీస్తాయి. పిల్లల జ్ఞాపకశక్తిని ఏయే ఆహారాలు దెబ్బతీస్తాయో తెలుసుకుందాం.

**చిప్స్, పిజ్జా, బర్గర్లు :** ప్యాక్ చేసిన చిప్స్, పిజ్జా, బర్గర్లు, నూడుల్స్ ఇలాంటివి ఆరోగ్యానికి చాలా హానికరమైనవి. ఇవి మూడ్ స్వింగ్స్, ప్రవర్తనా మార్పులతో పాటు పిల్లల్లో తలనొప్పి, హైపర్ యాక్టివిటీకి సంబంధించిన సమస్యలను పెంచుతాయి. నిత్యం వీటిని ఆహారంలో చేర్చినట్లయితే శ్రద్ధ, అభిజ్ఞా సామర్థ్యాలు క్రమంగా తగ్గుతాయి.

**కెఫిన్:** కెఫీన్ కాఫీలో మాత్రమే ఉండదు. బదులుగా ఇది చాక్లెట్, టీ, కాఫీలలో లభిస్తుంది. నిజానికి, ఇది చాలా ప్రమాదకరమైనది. పిల్లలు రోజుకు 45 మిల్లీగ్రాముల వరకు కెఫిన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవచ్చు. అధిక కెఫిన్ ఉన్న పానీయాలు తాగడం వల్ల వణుకు, భయము, నిద్రలేమి, హైపర్యాక్టివిటీ, తలనొప్పి లేదా కడుపు నొప్పులు వస్తాయి. ఇవన్నీ వారి మానసిక అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి.

**ట్రాన్స్ ఫ్యాట్స్ ఫుడ్స్ :** ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారం మెదడు ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఎక్కువగా వేయించిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, హైడ్రోజనేటెడ్ నూనెలతో ప్రాసెస్ చేయబడిన ఆహారాలలో కనిపిస్తాయి. ఇటువంటి ఆహారాలు శిశువు మెదడులో వాపును పెంచుతాయి. అదనంగా, ఇది రసాయన సెరోటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని ప్రభావం డిప్రెషన్, మెమరీ లాస్ కు దారితీస్తుంది.

**స్వీట్లు :** పిల్లలు స్వీట్స్ ను ఎక్కువగా ఇష్టపడతారు. కానీ ఈ స్వీట్ పిల్లల మెదడు అభివృద్ధిని దెబ్బతీస్తాయి. స్వీట్లు, ఐస్ క్రీం, కేకులు వంటి బేబీ ఫుడ్స్‌లో స్వీటెయినర్ ఉంటుంది. ఇది హైపర్యాక్టివిటీకి కారణమవుతుంది. పిల్లల ఆకలిని ప్రభావితం చేస్తుంది.

**రంగురంగుల ఆహారపదార్థాలు :** మార్కెట్లో లభించే రంగురంగుల స్వీట్లు, జిలేబీలు పిల్లలను ఆకర్షిస్తుంటాయి.వీటిలో కృత్రిమ రంగులు ఉంటాయి. పిల్లలలో శ్రద్ధ లోటు హైపర్యాక్టివిటీ డిజార్డర్, ఆందోళన, హైపర్యాక్టివిటీ, తలనొప్పికి దారితీస్తాయి. తల్లిదండ్రులు ఈ ఆహారపదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచడం మంచిది.వీటికి బదులుగా గుడ్లు, రంగురంగుల కూరగాయలు, చేపలు, ఓట్ మీల్, పాలు, పెరుగు, జున్ను, బీన్స్, చేపలు ఇవన్నీ కూడా పిల్లలు తరచుగా అందిస్తుండాలి. ఈ ఆహార పదార్థాలు పిల్లల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.


# వనిత వాయిస్

## వేసవి సెలవల ముచ్చట్లు



హలో.. మిత్రులారా అందరూ బాగున్నారా. నా వేసవి సెలవల ముచ్చట్లు చెబుతా మీరూ వింటారా..! ఈ వేసవి సెలవల్లో పాటలు పాడటం నేర్చుకునేందుకు నా వంతు ప్రయత్నం చేశాను. మా నాన్న ఎంతో ఓపిక, ఓర్పుతో నాకు పాటలు నేర్పించే ఏర్పాటు చేశారు. ఇలా పాటలు నేర్చుకునే ప్రయత్నం చేస్తున్న సందర్భంలోనే ఓ పత్రికా ప్రకటన మా నాన్న కంటబడింది. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో గానలహరి -2024 గాయనీ, గాయక సమ్మేళనం జరుగుతుందని మా నాన్నగారు నాతో చెప్పారు. నువ్వు పాల్గొంటావా అని మా నాన్న అడిగితే పాల్గొంటానని, ప్రయత్నం చేస్తానని చెప్పాను. ఈ జాతీయ గానలహరి సమ్మేళనం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగింది. ఈ సమ్మేళనంలో నాకు చాలా ఇష్టమైన, నేను నేర్చుకున్న.. 'చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా- చదువు లేకపోతే మన భవిత పెద్ద సున్నా' అనే గీతాన్ని ఆలపించాను. నేను పాడిన ఆ పాట నిర్వాహకులకు నచ్చడంతో అందరూ నన్ను అభినందించారు. అప్పుడు చాలా ఆనందమైంది. అనంతరం గానలహరిలో ప్రతిభ కనబరిచిన గాయనీ, గాయకులందరినీ సన్మానించారు. మా అమ్మ, నాన్న, తమ్ముడి సమక్షంలో ప్రశంసా పత్రము, జ్ఞాపికతో నన్ను సన్మానించడం నేను ఇప్పటికీ, ఎప్పటికీ మర్చిపోలేను. ఈ సమ్మేళనంలో వివిధ ప్రాంతాలకు చెందిన గాయనీ గాయకులు పాల్గొన్నారు. కొందరు నాకు పరిచయం అయ్యారు. అంటే కొత్త ఫ్రండ్స్ అన్నమాట. మిత్రులారా! ఇవీ.. నా వేసవి సెలవల ముచ్చట్లు. మరి నా ముచ్చట్లకు చప్పట్లు కొడతారు కదూ..!!

# కళ్ల కింద నల్లని వలయాలు ఉన్నాయా? ఇలా ఈజీగా వదించుకోవచ్చు..!



కళ్ల కింద నల్లని వలయాలు చాలామందిని ఇబ్బందికి గురిచేస్తాయి. ఈ నల్లని వలయాలు అమ్మాయిలను వయసు పైనబడినట్లు చూపెడతాయి. అంతేనా ముఖం ఎంత బాగున్నా, ఎంత అందంగా ఉన్నవారు అయినా నల్లని వలయాల కారణంగా వికారంగా కనిపిస్తుంటారు. ఈ నల్లని వలయాలు వదిలించుకోవడానికి చాలామంది మార్కెట్లో దొరికే బ్యూటీ క్రీమ్ లు వాడుతుంటారు. కానీ వీటి వల్ల పెద్దగా ఫలితం ఉండదు. ఇంట్లోనే ఈజీగా నల్లని వలయాలు ఎలా వదిలించుకోవచ్చు. అదెలాగంటే..

**దోసకాయ ముక్కలు:** దోసకాయలు చల్లదనాన్ని ఇవ్వడంలోనూ, చర్మాన్ని కాంతివంతం చేయడంలోనూ దోహదపడే లక్షణాలు కలిగి ఉంటాయి.తాజా దోసకాయను మందపాటి ముక్కలుగా చేసి, వాటిని 30 నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. చల్లబడిన దోసకాయ ముక్కలను మూసిన కళ్లపై ఉంచి 10-15 నిమిషాలు అలాగే వదిలేయాలి. తర్వాత చల్లటి నీటితో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. సరైన ఫలితాల కోసం దీన్ని రోజుకు రెండుసార్లు చేయాలి.

**టీ బ్యాగ్స్..**

గ్రీన్ లేదా బ్లాక్ టీ బ్యాగ్‌లలో ముఖ్యంగా కెఫీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, డార్క్ సర్కిల్‌లను తగ్గించడంలో సహాయపడతాయి.రెండు టీ బ్యాగ్‌లను వేడి నీటిలో కొన్ని నిమిషాలు ఉంచాలి. టీ బ్యాగ్‌లను తీసివేసి వాటిని 20 నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. చల్లబడిన టీ బ్యాగ్‌లను మూసిన కళ్లపై 15-20 నిమిషాలు ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దీన్ని రోజూ ఫాలో అవుతుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయి.

**బంగాళదుంప :** బంగాళదుంపలలో సహజ బ్లీచింగ్ ఏజెంట్లు, విటమిన్లు ఉంటాయి. ఇవి నల్లటి వలయాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఒక పచ్చి బంగాళాదుంపను తురుమి రసం తీయాలి. బంగాళాదుంప రసంలో రెండు కాటన్ బాల్స్‌ను నానబెట్టి వాటిని మూసిన కళ్లపై ఉంచాలి. ఈ కాటన్ బాల్స్ ను 10-15 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కాటన్ బాల్స్ ను ఉంచడమే కాకుండా వీటికి బదులుగా నేరుగా బంగాళాదుంప ముక్కలను కళ్ళపైన ఉంచవచ్చు. మెరుగైన ఫలితాల కోసం ప్రతిరోజూ ఈ రెమెడీని ప్రయత్నించాలి.

**ఆల్మండ్ ఆయిల్, తేనె:** బాదం నూనెలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అర టీస్పూన్ తేనెలో కొన్ని చుక్కల బాదం నూనె కలపాలి. పడుకునే ముందు ఈ మిశ్రమాన్ని కళ్ల చుట్టూ రాసి మృదువుగా మసాజ్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచి ఉదయం చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం దీన్ని రోజూ ప్రయత్నించాలి.

**టమోటో, నిమ్మరసం:** టొమాటోల్లో లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది డార్క్ పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. నిమ్మరసం బ్లీచింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఒక టీస్పూన్ తాజా టమోటా రసంలో కొన్ని చుక్కల నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని కాటన్ బాల్‌తో డార్క్ సర్కిల్స్ పై అప్లై చేయాలి. ఇది కళ్లలో పడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి. 10 నిమిషాలు దీన్ని అలాగే ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం రోజుకు రెండుసార్లు దీన్ని ఫాలో కావాలి

## ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై ఏ మాత్రం స్పందించని

# రవాణా శాఖ అధికారులు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో ప్రైవేటు పాఠశాలలు పదుల సంఖ్యలో ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల బస్సులు ఎంతమేర భద్రంగా ఉన్నాయనేదే ప్రశ్నార్థకం. గతంలో జరిగిన ప్రమాదాలే నిదర్శనం. అయినా అనేక పాఠశాలలు బస్సుల ఫిట్‌నెస్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నాయి. రవాణాశాఖ అధికారులు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించినా,పెద్దగా ఫలితం ఉండటం లేదు. పాఠశాలల ప్రారంభ నేపథ్యంలో రవాణా శాఖ అధికారుల సామర్థ్య పరీక్షలు తూతూ మంత్రంగానే ఉన్నాయని ప్రజా సంఘాలు అంటున్నాయి. ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రంగా ఉంటేనే పిల్లలు సురక్షితంగా పాఠశాలకు వెళ్లి ఇంటికి చేరగలుగుతారు. కానీ బస్సుల భద్రతపై ఎప్పుడూ సందేహమే. ఏటా పాఠశాలల ప్రారంభ సమయంలో ఇదో చర్చనీయాంశం కూడా. రవాణాశాఖ అధికారులు సైతం పాఠశాలల ప్రారంభ సమయంలోనే పట్టణాలలో పెద్దపెద్ద ప్రైవేట్ స్కూల్స్ వందలాది బస్సులలో కొన్ని బస్సులకు మాత్రమే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇక గ్రామీణ ప్రాంతాలకు వస్తే ప్రైవేట్ స్కూల్ బస్సులను పట్టించుకున్న నాథుడే లేకపోయాడు. ఇక సీతానగరం మండల విషయానికి వస్తే బస్సుల ఫిట్‌నెస్ అంశాలను పరిశీలిస్తే వందలాదిగా విద్యార్థులు తరలి వెళ్లే వెంకటనగరం,మిర్తిపాడు,తొర్రేడు,కాటవరం, మునుకూడలి,రఘుదేవపురం,సీతానగరం,చిన్న కొండేపూడి వంటి పలు గ్రామాలలో ప్రైవేటు విద్యా సంస్థలు ఏళ్ల తరబడి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులను వసూలు చేస్తూ దిగ్విజయంగానే సాగుతున్నాయి. ఈ ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించి వందలాది బస్సులు అనునిత్యం రద్దీ గానే మితిమీరిన వేగంతో తిరుగుతూనే ఉన్నాయి. గత కొద్ది రోజుల నుండే నూతన





కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బడిగంట మోగించింది దాంతో పిల్లలల్లో సందడి మొదలైంది. సీతానగరం మండలంలో బస్సులతో పాటు టాటా మ్యాజిక్ వాహనాలలో విద్యార్థుల రాకపోకలు ప్రైవేట్ స్కూల్,కాలేజీ యాజమాన్యాలు సాగిస్తున్నాయి. ఇంకా ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలు పొందనేలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సీతానగరం మండలంలో పూర్తికాని ఫిట్‌నెస్ వాహనాల తనిఖీలు ఏనాడు చేపట్టకపోవడం ప్రశ్నార్థకంగానే మారుతుంది. సంబంధిత రవాణా శాఖ అధికారులకు ముడుపులు మడుతున్నాయనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఇప్పటినుండైనా నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల రక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఒక వాహనం జీవితకాలం 15 సంవత్సరాలు. ఆ తర్వాత తుక్కుగా మార్చాలి. కానీ కాతేరు నుండి సీతానగరం వరకు గల ప్రైవేటు పలు పాఠశాలల యాజమాన్యాలు కాలం చెల్లిన డొక్కు బస్సులకు,టాటా మ్యాజిక్ లకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించి వాటిని నడిపిస్తూ పిల్లల భద్రతతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వాటికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అధికారులు పైకి చెబుతున్నారు. కానీ వాటిని రోడ్లపై తిరగకుండా ఆపేందుకు కఠిన చర్యలు తీసుకోవడం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదనే ఆరోపణలు బలంగా వెల్లువెత్తున్నాయి. నామమాత్రంగానే ఫిట్‌నెస్ పరీక్షలు జరుగుతున్నాయి. కొన్నింట్లో భూతద్దం పెట్టి వెతికినా ప్రథమ చికిత్స కిట్లు కనిపించడం లేదు. సామర్థ్య పరీక్షలో పాసైనట్లు అధికారులు ధ్రువీకరిస్తున్నారు. 90 శాతం బస్సుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కొత్తగా కొనుగోలు చేసిన వాటిలో మాత్రమే ప్రథమ చికిత్సకిట్లు ఉంటున్నాయి. పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఫిట్‌నెస్‌ను పరిశీలించే విధానం గతంలో కంటే కొంత మెరుగుపడినా అనేక లోపాలు ఉన్నాయి. ప్రతిదాన్ని స్వయంగా నడిపి పరీక్షించాలి కానీ ఒక్కో విద్యాసంస్థకు సంబంధించి వందల,పదుల సంఖ్యలో వాహనాలుంటే రవాణా శాఖ అధికారులు మాత్రం కొన్నింటినే పరిశీలిస్తున్నారు. ఎక్కువ లోపాలు ఉన్నవాటికి మాత్రం సర్టిఫికెట్లు నిరాకరిస్తున్నారు. రవాణాశాఖ అధికారులు లెక్కల ప్రకారం సీతానగరం మండలంలో ప్రైవేటు విద్యాసంస్థల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ నిరాకరిస్తే యాజమాన్యాలకు అధికారులు నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది కానీ సీతానగరం మండలంలో అదేమీ జరగట్లేదనే ఆరోపణలు ఉన్నాయి. హెవీ లైసెన్స్ లేకపోయినా బస్సులు నడుపుతున్నారని ఆరోపణ ఉంది. వాస్తవానికి పాఠశాలల ప్రారంభానికి ముందే బడి బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తిచేయాలి. కానీ రవాణాశాఖ అధికారుల లెక్కల ప్రకారం ఇంకా మండలంలో బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలే నిర్వహించలేదు. ఫిట్‌నెస్ లేకుండా రోడ్డు ఎక్కే వాటిని తనిఖీ చేసి జరిమానా విధిస్తామని అధికారులు చెబుతున్నారు. ఐతే ఏటా పాఠశాలల ప్రారంభంలో మాత్రమే బడిబస్సుల ఫిట్‌నెస్‌లపై అధికారులు హడావుడి చేస్తున్నారు. ఆ తర్వాత వదిలేస్తున్నారు. మరి ఈసారి రవాణాశాఖ అధికారులు నిబంధనలు ఏవిధంగా అమలుచేస్తారో వేచిచూడాల్సిందే. సీతానగరం మండలంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తూ రాకపోకలు చేస్తున్నారు. కానీ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ స్వామి నాయక్ ఏమాత్రం స్పందించకపోవడం ప్రశ్నార్థకంగానే మిగిలింది నుండి వెల్లువెత్తుతున్నాయి.

---

### ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ఇసుక మట్టి త్రవ్వకాలు జరిపితే

# ఉక్కుపాదం మోపుతాం

*ప్రభుత్వ ఇసుక విధానం అమల్లోకి వచ్చేంత వరకు త్రవ్వకాలు జరపడానికి వీల్లేదు*

*రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హెచ్చరిక*

*22ఎ భూములు,డి పట్టాభూములు, సీలింగ్ భూముల వివరాల సమగ్ర నివేదిక అందించాలి*

*ప్రభుత్వ భూములను, దేవాదాయ భూములను పరిరక్షించాలి*

*ఇళ్ల స్థలాలు, ఇళ్ల లబ్దిదారులకు సంబంధించి అర్హులైన వారి జాబితా తయారుచేయాలి*

*ఆవభూములకు సంబంధించి 586 ఎకరాలకు సంబంధించి సమగ్ర సమాచారం అందించాలి*

*ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారి జాబితా, దరఖాస్తు చేసుకున్న వారి జాబితా అందించాలి*

*జగనన్న కాలనీ లో ఇళ్ల నిర్మాణాలు, ప్రస్తుత స్థితిగతులపై ఆరా*

*తహసిల్దార్ లతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష*

*పారదర్శకమైన విధానాలతో ప్రజలకు సేవలందించాలని సూచన*

*యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై సమీక్ష*



**కోరుకొండ,విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరైనా ఇసుక త్రవ్వకాలు, రవాణా జరిపితే ఉక్కుపాదం మోపుతాం అని రాజా నగరం ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ హెచ్చరించారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం కీలకమైన ఇసుక విషయంలో ఒక నిర్దిష్టమైన విధానాన్ని ఇంకా ప్రకటించలేదన్నారు..ఈ ప్రభుత్వ విధానం, అమలులోకి వచ్చేంత వరకు ఏ విధమైన ఇసుక త్రవ్వకాలు, రవాణా జరగకూడదని ఎమ్మెల్యే బత్తుల తహసిల్దార్ లకు, రెవెన్యు ముఖ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రాజానగరంలో ఏ శాసనసభ్యుడు అధికారంలో ఉన్నా..ఇసుక మకిలీ అంటుకోవడం సర్వ సాధారణంగా మారిందన్నారు. ఇసుక, మట్టి త్రవ్వకాలు అడ్డగోలుగా సాగించే వారిపై అధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. బుధవారం తన కార్యాలయంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల తహసిల్దార్ లు, రెవెన్యు సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, డి పట్టా భూములు, సీలింగ్ భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో కూడిన నివేదిక అందించాలని సూచించారు. ఇళ్ళ స్థలాలు , ఇళ్ళ పట్టాలు, జగనన్న కాలనీలు, గృహ నిర్మాణాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని అన్నారు. సీతానగరం మండలంలో ఇసుక రాంప్ లకు సంబంధించి ఎమ్మెల్యే బత్తుల ఆరా తీసారు. నిలిచిపోయిన సీతానగరం- కొండేపూడి రోడ్డు నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు సంబంధించి సమస్యలను అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. జగనన్న ఇళ్ళ స్థలాల పథకం పేరుతో గత ప్రభుత్వం హడావిడిగా చేసిన పనులు ప్రజలను ఇబ్బందులపాలు చేసాయన్నారు. రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల పరిధిలో ఇళ్ళ స్థలాల పథకానికి సంబంధించి ఎంత భూమి సేకరించారు, ఎంత మందికి ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు ఇచ్చారు, దరఖాస్తు చేసిన వారు ఎంతమంది, ఎంతమందికి పెండింగ్ లో పెట్టారు తదితర విషయాలను సమీక్షించిన ఎమ్మెల్యే బత్తుల. అర్హులైన వారికి న్యాయం చేయాల్సిన భాద్యత తనపై ఉందన్నారు. కోరుకొండ మండలంలో భూ సేకరణకు సంబం ధించి కోర్టు కేసులు చాలా ఎక్కువ ఉన్నాయని కోరుకొండ తహసిల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆవ భూముల స్కాంకి సంబంధించి ఆనాడు అసలు ఎం జరిగిందో తెలు సుకునే ప్రయత్నం చేసారు. ఇళ్ళ స్థలాల పేరుతో 586 ఎకరాలు భూ సేకరణ చేస్తే ఎంత మందికి సొమ్ము లు మంజూరు చేసారో తెలియజేయాలన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా కొంత మందికి మాత్రమే పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వం మిగిలిన వారికి కనీసం అధికారుల సంతకాలు లేకుండా పట్టాలు పంపిణీ చేసిన విషయాలని ఎమ్మెల్యే బత్తుల ప్రశ్నించారు. వంగలపూడి – ముగ్గళ్ళ – సింగవరం – కాటవరం – ములకల్లంక గ్రామాల్లో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంతకాలు లేకుండా ఇచ్చిన ఇళ్ళ పట్టాల వివరాలు, లబ్దిదారులకు చేరిన పట్టాలు ఎన్ని, రిజిస్ట్రేషన్ అయినవి ఎన్ని, అవ్వనివి ఎన్ని అనే వివరాలను సమగ్రమైన నివేదిక రూపంలో అందించాలని ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు. రాజానగరం నియోజకవర్గంలో యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏపిఐఐసి అధికారులతో సమీక్ష జరిపారు. రాజానగరం నియోజకవర్గంలో సుమారు 20.34 కోట్ల రూపాయలతో 104 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో పలు సూచనలు చేసారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తమ ప్రణాళికలు సిద్ధం చేయాలనీ ఏపిఐఐసి జోనల్ మేనేజర్ రమణారెడ్డి ని ఆదేశించారు. తన నియోజకవర్గంలో రానున్న 5 సంవత్సరాల పాలనలో యువతకు జీతంతో పాటు జీవితాన్ని అందించే బంగారు భవిష్యత్తును అందించడం తన ముందున్న లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో సీతానగరం తహశీల్దార్ నెల్సన్ పాల్, కోరుకొండ తహశీల్దార్ రాజ్యలక్ష్మి, రాజానగరం తహశీల్దార్ అబ్దుల్ రెహ్మాన్, డిప్యూటి తహసిల్దార్ లు నరేష్, జనార్ధన్, జి.రాజశేఖర్, ఇతర రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

---

### శ్రీ శ్రీ మెట్ల గంగాలమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న

# బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :**

సీతానగరం మండలం కూనవరం గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ది గాంచిన శ్రీ శ్రీ మెట్ల గంగాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కటాక్షములు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రి నిమ్మల రామానాయుడును కలిసిన

# మెట్ల రమణబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే, జలవనరుల అభివృద్ధి శాఖామంత్రి నిమ్మల రామానాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు బుధవారం పాలకొల్లు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు దున్నాల దుర్గ, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన నోటు పుస్తకాల అందజేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పాఠశాల విద్య అభ్యసిస్తున్న పాత్రికేయ మిత్రుల పిల్లలకు నోటు పుస్తకాలు అందించాలని ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ నిర్ణయించిన నేపథ్యంలో వచ్చిన నోటు పుస్తకాల జాబితా ప్రకారం పుస్తకాలను అందజేశారు. ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి, గౌరవ అధ్యక్షుడు మండేలా శ్రీరామ మూర్తి చేతులమీదుగా నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చినపత్రిక సంఘం వైస్ ప్రెసిడెంట్ జమ్మ రమేష్ రాజాపాల్గొన్నారు

---

# యువకుడు ఆత్మహత్య... శోకంలో కుటుంబం

## గొల్లపుంతలో విషాదం



**మండపేట విశ్వం వాయిస్ :**

*మండపేట 20వ వార్డు గొల్లపుంత కాలనీలో సోముదుర్గాప్రసాద్ (19) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆ కుటుంబం శోకం లో మునిగింది. గొల్లపుంత లో విషాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం....*

సోము రామకృష్ణ, జ్యోతి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు దుర్గాప్రసాద్ (19)కు ఏం కష్టం వచ్చిందో ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించాడు. మంగళవారం యథావిధిగా తండ్రి తాపీపనికి వెళ్ళాడు. తల్లి పశువుల నుంచి పాలను సేకరించి ఇంటికి తిరిగి వచ్చి చూసుకునే సరికి దుర్గాప్రసాద్ డాబా పైన ఇటీవల నిర్మించుకున్న షెడ్డులో ఫ్యానుకు ఉరి వేసుకుని కనిపించాడు. దీంతో తల్లిదండ్రులు లబోదిబో మంటూ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. వెంటనే తాడుకు వేలాడుతున్న దుర్గా ప్రసాద్ ను కిందికి దింపారు. మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. చిన్న వయసులో యువకుడు బలవన్మరణానికి పాల్పడటం బాధాకరమని విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

---

# శిలాఫలకాలు ధ్వంసం చేయడం దారుణం

## దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి... కో ఆప్షన్ సభ్యుడు రెడ్డి రాజబాబు డిమాండ్

**మండపేట విశ్వం వాయిస్ :** మండపేట నియోజకవర్గంలో శిలాఫలకాలు ధ్వంసం చేసే సంస్కృతి ఎన్నడూ లేదని, కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈ సంస్కృతికి బీజం పడిందని వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ ( రాజబాబు) అన్నారు. విజయలక్ష్మి నగర్ లోని పూర్తయిన సీసీ రోడ్డుకు సంబంధించి ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలుసుకున్న వైసీపీ నాయకులు రాజబాబు పిల్లి గణేశ్వరరావు, ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లి శ్రీనివాస్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. శశి పాఠశాల ఎదురుగా రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని గమనించి వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజబాబు మీడియాతో మాట్లాడుతూ మండపేటలో శిలాఫలకాలు ధ్వంసం చేసే సంస్కృతిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. మెయిన్ రోడ్డు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలు నుంచి బైపాస్ రోడ్డు వరకు ఉన్న రహదారిని రూ 1. 5 కోట్లతో సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిర్మాణం పూర్తయిన అనంతరం ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని నేడు గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవతో మున్సిపల్ పాలకవర్గం సీసీ రోడ్డుకు నిధులు కేటాయించి




పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండపేటలో చిత్ర విచిత్రమైన పరిస్థితులు దాపురించాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులు ఏమిటో తనకే అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం చిరకాలం ఉండాలనే ఉద్దేశంతో సీసీ రోడ్డు నిర్మించి దానికి శిలాఫలకం ఏర్పాటు చేస్తే ప్రత్యేకించి శిలాఫలకంపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఫోటోలను కావాలని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే ఎవరికీ తెలియకుండా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం శోచనీయమని పేర్కొన్నారు. ఇటీవల 16వ వార్డు గొల్లపుంత రోడ్డులో వైసీపీ స్తూపం కూడా పడగొట్టి మురికి కాలువలోకి నెట్టేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అదే వార్డులో ఆదిత్య స్కూల్ కి వెళ్లే దారిలో ఉన్న శిలాఫలకాన్ని కూడా పడగొట్టడం జరిగిందన్నారు. మొదట్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆనందంలో ఎవరో చేసి ఉంటారులే అని తాము కూడా లైట్ తీసుకున్నామన్నారు. మళ్లీ అదే చర్యకు పాల్పడడం దారుణమని ఖండించారు. ఇటువంటి దుశ్చర్యలను ఎవరు ప్రోత్సహించడం సబబు కాదన్నారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కూడా ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తారని తాను అనుకోవడం లేదన్నారు. మండపేట నియోజకవర్గం ఎప్పుడు ప్రశాంతతకు నిలయమని స్వయంగా ఆయనే పలుమార్లు పేర్కొన్నారని, మీరొచ్చాకనే ఇలాంటి గొడవలు, గలటాలు చోటు చేసుకుంటున్నాయని విమర్శలు చేయడం జరిగిందన్నారు. అటువంటిది కూటమి ప్రభుత్వంలో జరిగిన ఈ ఘటనకు ఎమ్మెల్యే వేగుళ్ళ సమాధానం చెప్పాలని నిలదీశారు. దీనిపై పట్టణ పోలీసులకు టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే వేగుళ్ళ అయినా ఇతర నాయకులైన తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే గతంలో తాను చేసిన విమర్శలే తిరిగి ఆయనకే వర్తిస్తాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జొన్నపల్లి సత్తిబాబు, ఆలీఖాన్ బాబా, శెట్టి నాగేశ్వరరావు, సాధనాల శివ భగవాన్, మహంతి అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విదేశీ విద్య
# నామకరణం పట్ల ధూళి హర్షం



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
అంబేద్కర్ విదేశీ విద్య నామకరణ పై ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మీడియాతో ఆయన మాట్లాడారు.దళితుల విదేశీ విద్య కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుని పునరుద్ధరించడం సమంజసమని కొనియాడారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి హర్షం వ్యక్తం చేస్తుందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ను టిడిపి ప్రభుత్వం ఆనాడు విదేశీ విద్యకు పెట్టిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య అనే పేరు మీద పథకాన్ని కొనసాగిస్తున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ పేరుని తొలగించి జగన్ మోహన్ రెడ్డి విదేశీ విద్యా పేరు మార్చుకున్నారని దుయ్యబట్టారు. దళిత సంఘాలు ఎంత ఆందోళన చేసినప్పటికీ మూరు?ంగా ఆయన పేరు మీదనే అమలు చేసారని విమర్శించారు.గత ప్రభుత్వంలో విదేశీ విద్యలో కొనసాగుతున్న విద్యార్థులకు సరిగా నిధులు ఇవ్వకుండా ఆయన ప్రభుత్వం వచ్చాక ఆ పథకాన్ని కొన్ని కాలేజీలకే పరిమితం చేశారని ఆరోపించారు. విదేశీ విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దే నని దుయ్యబట్టారు.ప్రస్తుతం వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాంటి పొరపాట్లు జరగకుండా విదేశీ విద్య సక్రమంగా దళిత విద్యార్థులకి అందించి దళితుల అభివృద్ధికి పాటుపడతారనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మండపేటలో వర్షం
# పొంచివున్న వ్యాధులు,సీజన్‌లో జాగ్రత్తలు తప్పనిసరి



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజక వ్యాప్తంగా బుదవారం ఉదయం నుండి తేలికపాటి వర్షం కురిసింది. గత రెండు రోజులుగా అధిక ఉష్ణోగ్రత నమోదు కాగా వాతావరణం చల్లబడింది. కాగా ఈ వర్ష కాలం సీజన్ లో జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.ఇప్పటికే కాకినాడ జిల్లా లో డయేరియా విస్తరిస్తుంది.రోగుల సంఖ్య పెరుగుతుంది.దీన్ని పరిగణలోని తీసుకొని సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆహార అలవాట్లు విషయం లో జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. కాచి చల్లార్చి వడ గట్టి నీరు ను సేవించాలి. వేడి ఆహారం తీసుకోవాలి. రోడ్ వెంబడి తినుబండారాలను తీసుకోకూడదు. పాస్ట్ పుడ్, నన్ వేజ్ కు దూరం గా వుండాలి. శీతల పానీయాలు తీసుకోవద్దు. తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు.ఈగలు ,దోమలు వృద్ధి కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ అధికారులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# రాహుల్ పుట్టినరోజు వేడుకలు




**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
మండపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ 53 జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండపేట ఏడిద రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి. పుట్టిన రోజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పాడిశెట్టి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొడవల వెంకట సుబ్బారావు, మండల ఎస్సీ సెల్ చైర్మన్ మగ్గం జాకాబ్ రాజ్, వల్లభ దాసు చిన్న, కుచ్చు బాబి,కొండ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ భాధ్యతలు చేపట్టడం పట్ల కొన హర్షం



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్:**
బీజేపీ టిడిపి జనసేన కూటమి నుండి గెలిచిన పిఠాపురం ఎంఎల్ఏ ఉప ముఖ్యమంత్రి కొణి దెల పవన్ కళ్యాణ్ బుదవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర భవిషత్ కు దిక్సూచిగా పేర్కొన్నారు. పవన్ ఆవేశంగా మాట్లాడిన ఆలోచించి మాట్లాడేవారనీ పేర్కొన్నారు. వైసిపి పార్టీని అతః పాతాళానికి తొక్కక పోతే తన పేరు పవన్ కళ్యాణ్ కాదు తన పార్టీ జనసేన కాదనీ అంటూ శివమెత్తి,చెప్పిన విధంగానే, ప్రజాభీష్టానికి అనుగుణంగా, ప్రజామోదంతో సాధించారని కొనియాడారు. ధర్మందే విజయం, పొత్తులదే గెలుపు,కూటమిదే పీఠం అంటూ నినాదించారని పేర్కొన్నారు. వైసిపికి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా చేసి,సామాన్య శాసనసభ్యుడి గా జగన్ ను చేసిన తీరు అద్భుతం, అమోఘం అపూర్వమని పేర్కొన్నారు. ఎన్నో అవమానాలు బాధలు ఇబ్బందులు దాటుకొని ప్రజల పక్షాన నిలిచి,ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ,అద్భుత పాలన అందిస్తారని ఆశిస్తూ ఆయనకు కోన శుభాకాంక్షలు తెలిపారు.

## అధైర్య పడొద్దు
# పూర్వ వైభవం వస్తుంది

### జగన్‌ను కలిసిన సత్యకృష్ణ, శ్రీకృష్ణ



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్ :**
వైసిపి కార్యకర్తలు నాయకులకు పూర్వ వైభవం వస్తుందని వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారని మండపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు చోడే శ్రీకృష్ణ అన్నారు.మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు చోడే సత్యకృష్ణ, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని పరిణామాలపై ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా సత్యకృష్ణ, శ్రీకృష్ణలు మీడియాతో మాట్లాడుతూ అధైర్యపడవద్దని త్వరలోనే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని జగన్ ధైర్యం చెప్పారన్నారు. పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారని వారు తెలిపారు. జాన్సన్, సాయి వారి వెంట ఉన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
ఈ రోజు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకను కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పి సి సి డెలిగేట్ హబీబ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత దేశానికి ఆశా కిరణం అని, రాహుల్ భావి భారత ప్రధాని, పేద, బడుగు, బలహీన,కార్మిక, కర్షక ఆశా జ్యోతి అని అన్నారు. ఈ కార్ర్యమంలో రవి శంకర్, నరేష్, సిమ్రాన్, సల్మాన్ ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :**
విదేశాల్లో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ గత ప్రభుత్వం అంబేద్కర్ పేరు తీసేసి తన జేబులో డబ్బులు ఖర్చు పెట్టినట్టు జగన్ పేరు పెట్టుకుని ఆ పథకాన్ని భ్రష్టు పట్టించారు అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వాహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎస్సీ ఎస్టీలకు 27 పథకాలు తొలగించిన ప్రభుత్వం తొలగించిన 27 పథకాలలో మొదటిగా అంబేద్కర్ విదేశీ విద్య పేరు పెట్టడం. ఆశిస్తున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో 600 పాఠశాలల్లో
# ఆడిట్ నిర్వహించిన ఆడిటర్లు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :**
అమలాపురం జెడ్పీ బాలికల మండలంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాలల ఆడిట్‌ను ఆడిట్ అధికారులు నిర్వహించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పాఠశాలల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిట్ చేపట్టారు. హైదరాబాద్ జీసీరెడ్డి అండ్ అసోసియేట్స్ నుంచి వచ్చిన ఆడిటర్లు బి.పవన్‌కళ్యాణ్, ఎన్.టైటస్, బి.శివరమేష్‌లు పాఠశాలల ఆడిట్ నిర్వహించారు. ఆడిట్ నిర్వహణను డీవైఈవో గుబ్బల సూర్య ప్రకాశరావు, సమగ్ర శిక్షా ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ అధికారి జి.ప్రవీణ్‌కుమార్, ఏఎంవో పి.రాంబాబులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎఫ్ఏవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బుధవారం అమలాపురం బాలికల ఉన్నత పాఠశాలలో అమలాపురం,అయినవిల్లి, అల్లవరం, అంబాజీపేట, ఐ.పోలవరం, కాట్రేనికోన, మలికిపురం, మామిడికుదురు, ముమ్మిడివరం, పి.గన్నవరం రాజోలు, సఖినేటిపల్లి, ఉప్పలగుప్తం మండలాలకు చెందిన 385 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ఆయా మండలాల ఎంఆర్‌సీ కార్యాలయాల ఆడిట్ నిర్వహించడం జరుగిందన్నారు. మంగళవారం ఆలమూరు, రామచంద్రపురం, కే గంగవరం అప్పలేశ్వరపురం ఆలమూరు మండపేట రావులపాలెం కొత్తపేట పాఠశాలలో ఆడిట్ పూర్తయిందన్నారు. కార్యక్రమంలో ప్రధనోపాధ్యాయులు వి విజయ కుమారి , అకౌంటెంట్ పి వరలక్ష్మి వివిధ మండలాలకు చెందిన ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు అకౌంటెంట్లు పాల్గొన్నారు **ఫొటో రైటప్: అమలాపురం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆడిట్ చేపడుతున్న ఆడిటర్లు**

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను
# అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ సమీప ప్రాంతం నుండి తెల్లవారుజామున పాలూరు రాము అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ తో ఇసుకను తరలించడంతో కూనవరం గ్రామం నందు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ టి రామకృష్ణ తెలిపారు. తదుపరి చర్యల కోసం ఎంఆర్ఓ కోర్ట్ నందు హాజరు పరచడం జరుగుతుందని అన్నారు.



## వరి విత్తనాలు పంపిణీలో
# ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా 1064,1318 రెండు రకాల వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేసామని ఓ ప్రకటనలో తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా,రం పచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం,శరభవరం గ్రామపంచాయతీలోని రైతన్నల సేవా కేంద్రంలో జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ శరభవరం గ్రామంలోని రైతన్నల సేవా కేంద్రం ద్వారా 90 శాతం సబ్సిడీ ద్వారా ఈ1064,1318 రెండు రకాలైన వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొమరం శ్రీనివాస్ దొర,టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి జొన్నల శ్రీనివాస్ కుమార్,మాజీ మండల రైతు అధ్యక్షులు జొన్నల నాని,కుంజం తాతాజీ దొర,వార్డు మెంబర్ కొమరం నాగన్న దొర,మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర, మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాస్ దొర,టిడిపి మాజీ వైస్ ప్రెసిడెంట్ జొన్నాడ రాంబాబు,తుర్రం కుమారి,కారం బాయమ్మ తెల్లం చిన్నాలమ్మ,కుర్సం పేరమ్మ,తిక్కి శెట్టి సత్యనారాయణ,సోదే పెద్ద,తుర్రం వెంకట రమణ,అగ్రికల్చర్ అసిస్టెంట్ అమ్మాజీ, పంచాయతీ సెక్రెటరీ లోవబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉన్నతాధికార్లను అభినందించిన ఎమ్మెల్యే సత్యప్రభ
### ప్రత్తిపాడు అభివృద్ధికి సహకరించాలని వినతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
కాకినాడ జిల్లా ఉన్నత అధికారులను ప్రత్తిపాడు శాసనసభా నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యావత్తు జిల్లాతో బాటుగా తన ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధికి కూడా ప్రభుత్వ అధికారులు సహకరించాఇలని కోరారు. తాను ఎమ్మెల్యేగా విజయాన్ని కైవసం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ జె.నివాస్ ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సత్యప్రభ కలిసారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సత్యప్రభ కలెక్టర్ ను కోరారు. అలాగే జిల్లా ఎస్పీ. ఎస్. సతీష్ కుమార్ ను కూడా ఇదే రోజు మర్యాద పూర్వకంగా సత్యప్రభ కలిసారు. ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, మహిళల రక్షణకు, చదువుకునే ఆడపిల్లలకి భద్రత, యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన్ని సత్యప్రభ కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడంతో పాటు ఓట్ల లెక్కింపును సజావుగా విజయవంతంగా ముగించడంలో ఈ ఇరువురు అధికారులు, మిగతా వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రధానంగా చేసిన అవిరళ కృషిని గుర్తుచేస్తూ వారికి అభినందనలు తెలియ జేశారు. అలాగే తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కూడా తునిలోని ఆయన నివాసంలో సత్యప్రభ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ తరపున ఆయన తనకు అందిస్తున్న సంపూర్ణ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. తన ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలను మునుపటి మాదిరిగానే ఇకపై కూడా తనకు అందివ్వాలని సత్యప్రభ కోరారు. నియోజకవర్గం ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు ఎమ్మెల్యే తాను చేయబోయే కృషిలో భాగంగా అధికారులను మర్యాద పూర్వకంగా కలిసే తొలి ప్రయత్నం సజావుగా పూర్తి చేసారు. ఆమె వెంట ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు ఉన్నారు.



# పిల్లలు విజయవంతమైన వ్యక్తులుగా ఎదగాలి
### మెరుగైన ఫలితాలు సాధించిన జిల్లా పోలీస్ యంత్రాంగం పిల్లలు
### ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఈ విద్యా సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన పోలీసు యంత్రాంగం యొక్క పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ అందజేశారు.డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఫండ్ నుండి పోలీసు అధికారుల పిల్లలకు ప్రోత్సాహక నగదు బహుమతులు పదో తరగతి పరీక్షలలో మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన 56 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పోలీసు పిల్లలకు జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద అందజేసారు.స్కూల్ యాజమాన్యాల ను కూడా ఎస్పీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పరీక్షలలో మంచి మార్కులు సాధించినందుకు పిల్లలను అభినందిస్తూ, విద్యార్థులు తమ తల్లదండ్రులను ఎల్లపుడూ గౌరవించాలని,తల్లిదండ్రుల కలలను సాకారం చేయడానికి కష్టపడాలని, విజయవంతమైన వ్యక్తులుగా ఎదగాలని మరియు ఉన్నత శిఖరాలు, లక్ష్యాలను సాధించాలని కోరుకున్నారు.పిల్లలు తమకు కావలసిన వృత్తిని అభ్యసించి,సమాజానికి అనేక విధాలుగా సేవ చేయాలని ఎస్పీ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీలు (ఏ ఆర్) ఎల్.చెంచి రెడ్డి మరియు డిఎస్పీలు, ఆర్.ఐ.లు,జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఆర్. రఘురాం, ఇతర అసోసియేషన్ సభ్యులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్న విదేశీ విద్యకానుక పేరు మార్పు

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా నామకరణం

## హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాలు





**ఆంధ్రప్రదేశ్,విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన అనే పథకాన్ని,గత ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యాకానుక అనే పథకంగా పేరు మార్చి నిధులు పక్కదారి మళ్లించడంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి.కానీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలాగే ఈరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కలిసి,జగనన్న విదేశీ విద్యాకానుక అనే పేరును మార్చి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరు గుర్తుండేలా,అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి గా పేరు మార్చడంపై ఈరాష్ట్ర ప్రజలు అలాగే దళిత నాయకులు దళిత విద్యార్థులు కూడా ఈ పేరును స్వాగతించడం జరిగింది.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పేరు మీద చాలామంది పేద విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులు చదివి,తమ జీవితాలు మార్చుకొనే దిశగా ఈ ప్రభుత్వం సహకరించినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.అలాగే ద్రాక్షారామం అంబేద్కర్ గారి సెంటర్ నందు ద్రాక్షారామం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ గారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల అలంకరణ చేసి విదేశీ విద్యా పథకానికిజగన్మోహన్ రెడ్డి విదేశీ విద్య పథకం అను పేరును తొలగించి దాని స్థానంలో బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య కానుక అని పేరు పెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉండే దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ద్రాక్షారామనందు కూడా పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అరుణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించాలని కోరారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా పునరుద్ధరించాలని కోరారు,అంబేద్కర్ విదేశీ విద్యా పథకం అని పేరు పెట్టుటలో సహకరించిన కార్మిక శాఖా మంత్రి వాసంసెట్టి సుభాష్ ధన్యవాదములు తెలియజేసారు,ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కాలుకురుచ ఏడుకొండలు కాటే సుబ్రహ్మణ్యం,కొండేటి రమేష్,మద్దా కృష్ణమూర్తి, పేయ్యల రాంబాబు,కత్తుల వెంకటేష్,గుబ్బల కామేష్, సోమరాజు శ్రీనివాసరావు, ఎలమంచిలి వెంకటేష్, మాదాసి దుర్గాప్రసాద్, వాకాడ వెంకన్న,చెల్లె కొండబాబు,కాకిలేటి ప్రసాద్,గుర్రాల సుబ్బారావు,పెయ్యిల సాయికిరణ్,పోల్నాటి శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రామోజీరావు మృతికి తెదేపా నాయకుడు

# గద్దె నళిని సంతాపం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామం ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ నాయకుడు గద్దే వెంకటకృష్ణ చౌదరి (నళిని) ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలోనే వెంకటకృష్ణ చౌదరి మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రామోజీరావు ఇటీవల కాలంలోనే తీవ్ర అస్వస్థతకు గురవడంతో పరిస్థితి విషమించడంతో ఆయన తుది శ్వాస విచారని గద్దే అన్నారు. రామోజీ మరణం చాలా బాధాకరమని,ఆయన భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ఈ సందర్భంగా కొనియాడారు. రామోజీరావు మీడియాను ఎవరెస్టు శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లిన మహనీయుడని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని అలాగే చెరుకూరి రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని వెంకట కృష్ణ చౌదరి అన్నారు. రామోజీరావు మరణం మీడియా రంగానికి భారతీయ సినిమా ప్రపంచానికి తీరని లోటని రామోజీరావు భారతదేశ అభివృద్ధి కోసం ఆయన చూపిన అంకిత భావం అపూర్వమని ప్రశంసించారు. ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు (88) చిన్నతనం నుంచి విలక్షణ,సృజనాత్మకత ఉన్న వ్యక్తి అనీ మీడియా,సినీ రంగంలో,వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ చెరగని ముద్రవేసుకున్నారనీ ఎవ్వరికీ తలవంచని వ్యక్తిగా ఎన్నో విజయాలను సాధించారన్నారని అన్నారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని గొప్ప రచనలు జర్నలిజం మరియు చలనచిత్ర ప్రపంచంపై చెరగని ముద్ర వేసాయన్నారు. తన చెప్పుకోదగ్గ ప్రయత్నాల ద్వారా ఆయన మీడియా మరియు వినోద ప్రపంచంలో ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పారని రామోజీ రావు భారతదేశ అభివృద్ధి పట్ల చాలా మక్కువ చూపేవారని గద్దే అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకొండ శివ,కాంగ్రేగుల పోసీ రత్నం,వాకాటి సత్తిబాబు,గద్దే నాని,మద్దిపాటి సుజీరాజు,నీరుకొండ రామకృష్ణ తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుండాలలో సికిల్ సెల్ ఎనీమియా

# అవగాహన కార్యక్రమం



ముఖ్యఅతిథిగా
గుండాల ఎంపిటిసి
గొంగడి
వెంకటరామిరెడ్డి



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని గుండాల సచివాలయ పరిధిలోని పినపల్లి హైస్కూల్లో విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత భారత్ గా మార్చడానికి పిలుపునివ్వడం జరిగిందని , దానిలో భాగంగా పినపల్లి స్కూల్లో నెల్లిపాక డాక్టర్ ప్రత్యుష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులలో ఒకటి అని ఇది ఎర్రరక్త కణాల నిర్మాణంపై ప్రభావం చూపుతుం దన్నారు. ఇది శరీరం అంతటా ఆక్సిజన్ పై ప్రభావం చూపుతుందని తెలిపారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి యొక్క లక్షణాలు, రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటు వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు సికిల్ సెల్ ఎనీమియా చికిత్స ప్రధానంగా నొప్పుల ఎపిసోడ్లను తగ్గించడం, లక్షణాలను తగ్గించడం జరుగుతుందన్నారు. మందులు వాడుతూ రక్త మార్పిడిలను చికిత్సగా ఉపయోగించవచ్చని అన్నారు. మందులు ఎటువంటి ఉపశమనాన్ని కలిగించనట్లయితే, శస్త్ర చికిత్స పద్ధతులు సూచించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఉప సర్పంచ్ తోట శశికుమార్ , పినపల్లి స్కూల్ హెడ్మాస్టర్, పిఈటి, మెడికల్ సిహెచ్ఓ లక్ష్మి , ఏఎన్ఎం, ఇర్ప జయ , ఆదిలక్ష్మి, మహిళా పోలీస్ శాంతి, మెడికల్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యాప్రవేష్ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థుల్లో పూర్వ ప్రాథమిక విద్యను పరిచయం చేసి ప్రాథమిక విద్యకు పునాది వేసే విద్యాప్రవేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష ఏఎంఓ పి రాంబాబు పిలుపు నిచ్చారు. కాట్రేనికోన మండలం పల్లం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన విద్యాప్రవేశ్ పైలెట్ ప్రోగ్రామ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అకడమిక్ మానిటరింగ్ అధికారి రాంబాబు మాట్లాడుతూ విద్యాప్రవేశ్ కార్యక్రమంలో భాగంగా 90 రోజులు పాటు పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థులకు రోజుకు రెండు గంటలు ప్రత్యేక కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహిస్తున్నామన్నారు. ఒకటవ తరగతి విద్యార్థులకు తెలుగు, గణితం ప్రావీణ్యత సంపాదించే విధంగా వారికి ప్రత్యేక కత్యాలు నిర్వహించడం, అలాగే ఆటపాటలను నేర్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. కాగా రాష్ట్రంలో 14 జిల్లాల్లో విద్యాప్రవేశ్ బేస్ లైన్ టెస్ట్ ను పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా కాట్రేనికోన మండలంలో పల్లం ప్రాథమిక పాఠశాల, చిరయానం, బ్రహ్మసమేథ్యం ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థులకు ప్రారంభ మూల్యాంకన పరీక్షను ప్రత్యేక సాధనాల ద్వారా శిక్షణ పొందిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు చేస్తున్నట్లు తెలిపారు. ఒకటవ తరగతి విద్యార్థులకు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పి.సత్యనారాయణ పి. ఏడుకొండలు, ఏవీవీ వర్మ మూల్యాంకనం నిర్వహించారు. మూల్యాంకన వివరాలను 21వ తేదీ రాష్ట్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన పాఠశాలలో రెండవ తరగతి విద్యార్థుల విద్యాస్థాయిని, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కేటీవీవీఎస్ సుబ్రమణ్యం, సిఆర్ఎంటి నాగభూషణం, హెచ్ఎం మల్లాడి తేజస్విని, ఉపాధ్యాయులు షేక్ నూర్జహాన్, టి.భవానీశిరీష, ఎన్. భగవతి పాల్గొన్నారు.

### ప్రైవేట్ స్కూల్స్‌లో జర్నలిస్టు పిల్లలకు

# 100% ఫీజు రాయితీ కల్పించండి



మంత్రి కొల్లు రవీంద్రని కోరిన మచిలీపట్నం మీడియా మిత్రులు
గత టీడీపీ హయాంలో 100% ఫీజు రాయితీ ఇచ్చారని గుర్తు చేసిన జర్నలిస్టులు
గత ప్రభుత్వంలో ఫీజు రాయితీ ఉత్తర్వులను నిలిపివేశారని వాపోయిన జర్నలిస్టులు
100% ఫీజు రాయితీపై సానుకూలంగా స్పందించిన మంత్రి రవీంద్ర

**కాకినాడ సిటీ /న్యూస్ రైట్ మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా ప్రైవేట్ స్కూల్స్ లో జర్నలిస్ట్ పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలని మచిలీపట్నం మీడియా మిత్రులు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు బుధవారం రాష్ట్ర గనులు మరియు భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఆర్ అండ్ అతిథి గృహంలో మంత్రి రవీంద్రని మచిలీపట్నంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు కలిశారు. 2014-19 సంవత్సర కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 100% ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రతి సంవత్సరం సర్క్యులర్ విడుదల చేశారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 100% ఫీజు రాయితీని పూర్తిగా నిలిపివేయడం వల్ల ఫీజులు చెల్లించే విషయంలో జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గతంలో అమలు చేసిన 100% ఫీజు రాయితీ ఉత్తర్వులను తిరిగి పునరుద్ధరించాలని జర్నలిస్టులు మంత్రి కొల్లు రవీంద్రని కోరారు. దీనిపై స్పందించిన రవీంద్ర జిల్లా విద్యాశాఖా ధికారిణి తాహేరా సుల్తానాను పిలిచి 100% ఫీజు రాయితీకి గల అవకా శాలను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్రకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో జగన్-కేసీఆర్ కలయిక ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీల అధినేతలు తొందరలో కలవబోతున్నారా అంటే జవాబు అవును అనే గాసిప్స్ కింద పొలిటికల్ సర్కిల్స్ లో వస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అలాగే వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇద్దరూ 2019 నుంచి 2024 మధ్యలో ఏపీని తెలంగాణాను పాలించారు. ఈ ఇద్దరి మధ్యన మంచి రిలేషన్స్ ఉన్నాయి. ఈ ఇద్దరూ కలసి 2014 ముందు నుంచే రాజకీయంగా ఒకే మాటగా సాగుతున్నారు అని అంటారు. 2014లో తెలంగాణాలో కేసీఆర్ గెలిచి తొలిసారి సీఎం అయ్యారు. ఇక ఏపీలో ఆనాడే జగన్ అధికారంలోకి వస్తారు అని అప్పటి టీఆర్ఎస్ నేతలు జోస్యం చెబుతూ వచ్చారు. కానీ రివర్స్ గా రిజల్ట్స్ వచ్చాయి. ఏపీలో చంద్రబాబు వచ్చారు. ఇక 2018లో కేసీఆర్ రెండవ మారు తెలంగాణా సీఎం కావడం, 2019లో జగన్ ఏపీలో గెలవడం జరిగిపోయాయి. జగన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇలా ఈ ఇద్దరి మధ్య రాజకీయ బంధం కొనసాగుతూనే వస్తోంది. ఈ నేపథ్యంలో చూస్తే ఇపుడు ఇద్దరూ రాజకీయంగా సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఆరు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికలో ఓడిన కేసీఅర్ తాజాగా జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క సీటునూ తేలేకపోయారు. మొత్తానికి తెలంగాణాలో బీఆర్ఎస్ పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. ఏపీలో చూస్తే జగన్ కచ్చితంగా రెండవమారు అధికారంలోకి వస్తారని బీఆర్ఎస్ నేతలు చెబుతూ ఉండేవారు. వై నాట్ 175 అని వైసీపీ కూడా పవర్ ఫుల్ స్లోగన్ వినిపిస్తూ వచ్చింది. కానీ చివరికి 11 అసెంబ్లీ సీట్లకే పరిమితం కావడం ద్వారా దారుణమైన పరాజయాన్ని మూటకట్టుకుంది. ఇపుడు కేసీఅర్ తో పాటు జగన్ కూడా మాజీ సీఎం అయ్యారు. ఇలా మాజీ సీఎం ట్యాగ్ తగిలించుకోవడం ఇద్దరికీ తొలిసారిగానే ఉంది. ఇవన్నీ పక్కన పెడితే దక్షిణాది నుంచి కేసీఆర్ జగన్ ఇద్దరూ ఒకనాడు బలమైన నేతలుగా కనిపించేవారు. కేసీఆర్ అయితే ఈ బలాన్ని చూసుకునే మూడో ఫ్రంట్ కేంద్రంలో అని తన జాతీయ ఆకాంక్షను బయటపెట్టుకుంటూ ఉండేవారు. అయితే ఓడలు బళ్ళు అయ్యాయి. ఇపుడు ఇద్దరి చేతిలో పవర్ లేదు. ఇద్దరి అధికార చక్రాలు ఠక్కున ఆగిపోయాయి. అనూహ్యంగా ఓటములు రెండు పార్టీలను పలకరించాయి. బీఆర్ఎస్ అయితే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు, అసలు బోణీ కొట్టలేకపోయింది. ఇది బీఆర్ఎస్ చరిత్రలో ఘోర పరాభవంగా ఉంది. వైసీపీ వరకూ చూస్తే పార్టీ పెట్టిన కొత్తల్లోనే వచ్చిన ఉప ఎన్నికల్లోనే 15 ఎమ్మెల్యేలను గెలుచుకున్న పార్టీ ఇంత తక్కువ నంబర్ ఎపుడూ వైసీపీ చూసిన దాఖలాలు లేవు. దాంతో ఏమి చేయాలో పాలు పోని పరిస్థితి ఉంది. అటు బీఆర్ఎస్ అయినా ఇటు వైసీపీ అయినా రెండూ కూడా ప్రాంతీయ పార్టీలుగానే ఉన్నాయి.

# ఉద్యోగం కొనసాగాలంటే వాలంటీర్లకు తాజా ఆఫర్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కొత్త ప్రభుత్వం వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ పథకాల పేర్లు మార్పు చేస్తోంది. జగన ప్రభుత్వ నిర్ణయాలను ప్రక్షాళన చేస్తోంది. ఇదే సమయంలో ఎన్నికల సమయంలో వివాదంగా మారిన వాలంటీర్ల విషయంలో తాజా ప్రభుత్వ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తామని..రూ 10 వేలు వేతనం ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాజీనామా చేసిన వాలంటీర్ల విషయంలో తాజాగా చేసిన ఆఫర్ చర్చనీయాంశంగా మారుతోంది. వాలంటీర్ల వినతులు జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సచివాయాలు, వాలంటీర్ల వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. తాజా ఎన్నికల సమయంలో పెన్షన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను దూరం పెడుతూ ఎన్నికల



సంఘం నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో పలువురు వాలంటీర్లు వైసీపీకి మద్దతుగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేసారు. మరి కొందరు కొనసాగారు. ఆ సమయంలోనే చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుందని..వాలంటీర్లకు రూ 10 వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే..తాజాగా వాలంటీర్ వ్యవస్థ పైన ప్రభుత్వ నిర్ణయం పై చర్చ మొదలైంది. తిరిగి ఛాన్స్ ఇస్తారా రాజీనామా చేసిన వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టీడీపీ నేతలను కలుస్తున్నారు. జిల్లాల కలెక్టర్లతోనూ సమావేశం అవుతున్నారు. తాము నాటి పరిస్థితుల్లో రాజీనామా చేయాల్సి వచ్చిందని..తమతో బలవంతంగా రాజీనామా చేయించారని వాపోతున్నారు. తమకు తిరిగి వాలంటీర్లుగా బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు. అయితే, వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తూనే...వారి విద్యార్హతలు, నియామకం పైన మార్పులు చేసేలా ప్రభుత్వంలో కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# బికినీలో త్రిప్తి కాకలు



త్రిప్తి దిమ్రీ పరిచయం అవసరం లేదు. ఈ బ్యూటీ అందంతో పాటు అద్భుతమైన నటప్రదర్శనతో కుర్రకారు గుండెల్ని టచ్ చేస్తుంది. బ్లాక్ బస్టర్ -యానిమల్- చిత్రంలో కనిపించింది 10 ని.ల పాత్రలోనే అయినా కానీ, శాశ్వతంగా గుర్తుండిపోయింది. అప్పటి నుంచి త్రిప్తిపైనే పరిశ్రమ దృష్టి కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం ఈ భామ వరుస ఫోటోషూట్లతో ఇన్ స్టా వేదికగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంటోంది. ఇప్పుడు ఇటలీ నుంచి త్రిప్తి డిమ్రీ ట్రీట్ షురూ అయింది. త్రిప్తి డిమ్రీ మంగళవారం తన ఇటాలియన్ వాకే నుండి బికినీ ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ బికినీతో పాటు, గ్రీన్ బికినీలోను ఈ భామ ప్రత్యక్షమైంది. మరో ఫోటోలో నీలం రంగు బికినీని ధరించింది. బీచ్ ఎండలో సన్ గ్లాసెస్ ధరించి కనిపించింది. త్రిప్తి నియాన్ గ్రీన్ బికినీని ధరించి దానిపై తెల్లటి షర్టును కలుపుతూ కనిపించింది. అలాగే బీచ్ లో ఆడుకుంటున్న రెండు కుక్కపిల్లల క్యూట్ ఫోటోని కూడా పోస్ట్ చేసింది. త్రిప్తి ఎండలో చెమటకు తడిసి ముద్దయిన ఫోటోలు కనిపిస్తున్నాయి..అలాగే బీచ్ సైడ్ చంద్రుని ఫోటోని కూడా షేర్ చేసింది. హ్యాపీ యాజ్ సీషెల్(ఎమోజి) అనే సింపుల్ క్యాప్షన్ ని త్రిప్తి రాసింది. ఈ పోస్ట్ వేగంగా వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. బికినీలో నా సంస్కారీ లడ్కీని చూడటం స్వర్గంలో ఉన్న అనుభూతి! అని ఒకరు రాశారు. యానిమల్ 2లో త్రిప్తి పాత్ర గురించి ఊహాగానాలు సాగించారు కొందరు. ఎటు చూసినా వేడి తరంగాలను సృష్టిస్తోంది అంటూ కితాబిచ్చాడు. కెరీర్ మ్యాటర్ కి వస్తే..త్రిప్తీ వరుసగా సీక్వెల్ సినిమాల్లో కథానాయికలను రీప్లేస్ చేస్తోంది. ఆషిఖి-3 సహా పలు చిత్రాల్లో త్రిప్తి అవకాశాలు అందుకుంది. ప్రఖ్యాత భూల్ భూలైయా ఫ్రాంఛైజీలో పార్ట్ 3 లో నటిస్తూ బిజీగా ఉంది. కరణ్ జోహార్ దఢక్ 2లోను అవకాశం ఇచ్చారు. అలాగే బాడ్ న్యూజ్ చిత్రీకరణను పూర్తి చేసింది. తదుపరి సలార్ 2లోను నటించే ఛాన్సుంది. అయితే వరుసగా అడ్వాన్సులు అందుకుంటున్న త్రిప్తి దిమ్రీ తన సంపాదనను రియల్ ఎస్టేట్ లో పెట్టుబడిగా పెడుతోంది. ఇటీవలే బాంద్రాలో ఖరీదైన బంగ్లాను కొనుక్కున్న సంగతి తెలిసిందే.

## హీరో మెటీరియల్ రిషి... సన్ ఆఫ్ త్రివిక్రమ్

టాలీవుడ్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్.. ఇటీవల తిరుమల వెళ్ళిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిచాక.. ఫ్యామిలీతో త్రివిక్రమ్ అక్కడికి వెళ్లడంతో మొక్కులు తీర్చుకోవడానికి అయ్యి ఉంటుందని అంతా అనుకున్నారు. త్రివిక్రమ్ సతీమణి సాయి సౌజన్య ఇప్పటికే సినిమాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే పిక్స్‌లో త్రివిక్రమ్ పెద్ద కొడుకు రిషి.. అందరి దృష్టిని ఆకర్షించారు.



ఫోటోల్లో రిషి చాలా హాండ్సమ్ గా కనిపించారు. ఇంకేముంది.. అతడు హీరోగా టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. కానీ ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. రిషి తన తండ్రి బాటలోనే వెళ్ళబోతున్నారని టాక్ వినిపిస్తోంది. హీరోగా కాకుండా.. అసిస్టెంట్ డైరెక్టర్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం స్టార్ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కుతున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీకి రిషి అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

సినీ వాయిస్ CINEMA

# శ్రీలీల.. వయ్యారాలు తిప్పేస్తూ..

శ్రీలీల, తన గ్లామర్ తోనే కాకుండా టాలెంట్ తో కూడా టాలీవుడ్ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. వచ్చి రాగానే, ఆ తర్వాత రవితేజ తో కలిసి చేసిన 'ధమాకా' సినిమాతో బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల హిట్ కొట్టడం విశేషం. ఈ సినిమాతో వచ్చిన క్రేజ్ శ్రీలీలను టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మార్చింది. అయితే, ఆ తర్వాత వచ్చిన సినిమాలు ఆశించినంత విజయాన్ని అందించకపోవడంతో ఆమె కెరీర్ లో కొన్ని ఆటుపోట్లు ఎదురయ్యాయి. 2023లో శ్రీలీల నటించిన నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. వీటిలో 'భగవంత్ కేసరి' మాత్రమే మంచి హిట్ టాక్ అందుకోగా, మిగతా మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' కూడా మిక్స్‌డ్ టాక్ తోనే సరిపెట్టుకుంది. ఇక విజయ్ దేవరకొండ - గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు నుంచి ఆమె తప్పుకోవడం, అలాగే మరో మీడియం రేంజ్ నుంచి మిస్సవ్వడం వంటి పరిణామాలు ఆమెకు కొంత నిరాశ కలిగించాయి. ఈ పరిణామాల మధ్య, శ్రీలీల కొంత సైలెంట్ గా ఉంటూ, కెరీర్ పరంగా ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటు న్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె కొత్త స్క్రిప్ట్ ల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉండాలని నిర్ణ యించుకుంది. అలాగే సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో మళ్ళీ ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తోంది. రీసెంట్ గా ఆమె పోస్ట్ చేసిన ఫొటోలు చూసిన ఫ్యాన్స్ స్టన్ అవ్వాల్సిందే. బ్లాక్ కలర్ స్కట్ లో వయ్యారంగా ఇచ్చిన స్టిల్స్ తో ఫ్యాన్స్ ని మాయ చేసింది. వాష్ రూమ్ లో అమ్మడు బుంగమూతితో కవ్వించింది. ఒక్కో ఫొటోలో ఒక్కో స్టిల్ తో మ్యాజిక్ చేసేసింది. అమ్మడు ఎలా కనిపించినా అందంగా ఉంటుంది అంటూ ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీలకు ఓ పెద్ద ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కు జోడీగా శ్రీలీల నటించే అవకాశం ఉందట. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో అజిత్ హీరోగా తెరకెక్కుతున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా ఎంపిక అయినట్లు సమాచారం. ఈ చిత్రానికి మార్క్ ఆంటోనీ ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఆమెను సంప్రదించగా, కథ నచ్చి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ఈ ప్రాజెక్ట్ పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



క్రీడా వాయిస్

# క్రికెటర్లలో ఆణిముత్యం

## కెప్టెన్సీనే కాదు.. కాంట్రాక్టూ వద్దన్నాడు



మొన్న బాబర్ అజామ్.. నేడు ఇతడు.. టి20 ప్రపంచ కప్ లో ఓటమి దెబ్బకు మరో వికెట్ పడిపోయింది. సూపర్ 8 దశకు చేరలేకపోవడంతో మన సన్ రైజర్స్ మాజీ కెప్టెన్, బ్యాట్స్ మన్ సంచలనం నిర్ణయం తీసుకున్నాడు. ఎవరైనా కెప్టెన్సీ వదిలేస్తారు.. లేక పొట్టి ఫార్మాట్‌కు దూరంగా ఉంటారు.. కానీ, ఇతడు మాత్రం ఏకంగా మరింత పెద్ద విషయమే ప్రకటించాడు. ఇపుడిది తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ప్రపంచకప్‌లు అనగానే చెలరేగి ఆడుతుంది న్యూజిలాండ్. పెద్ద టోర్నీల్లో ఆ జట్టు కనీసం సెమీస్ వరకు చేరుతుంది. మొన్నటి వన్డే వరల్డ్ కప్ లోనూ కివీస్ సెమీస్ కు వచ్చింది. అంతకుముందు టెస్టు చాంపియన్ షిప్ ను గెలుచుకుంది. దీనికిముందు 2019 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ లో త్రుటిలో కప్ చేజార్చుకుంది. అలాంటి న్యూజిలాండ్ ప్రస్తుతం అమెరికా-కరీబియన్ దీవుల వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచ కప్ లో కనీసం సూపర్ 8కు కూడా చేరలేకపోయింది. ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడనటువంటి పరాజయం ఎదుర్కొంది. దీంతో కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్ (టి20లు, వన్డేలు) లో కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. దీంతోపాటు 2024-25 సీజన్ సెంట్రల్ కాంట్రాక్ట్ నూ కాదన్నాడు. ఆటగాడిగా మాత్రమే జట్టుకు అందుబాటులో ఉంటానని తెలిపాడు. అయితే, మున్ముందు సెంట్రల్ కాంట్రాక్ట్ తీసుకుంటానని పేర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ లో న్యూజిలాండ్ గ్రూప్-సిలో ఉంది. అఫ్గానిస్థాన్, వెస్టిండీస్ చేతిలో ఓడడంతో దెబ్బపడింది. ఉగాండా, పపువా న్యూగినిపై నెగ్గినా సూపర్-8కు వెళ్లలేకపోయింది. కాగా, న్యూజిలాండ్ వేసవిలో చాలా తక్కువ మ్యాచ్ లు ఆడుతుందని.. విదేశాల్లో ఫ్రాంఛైజీ క్రికెట్ ఆడేందుకు సెంట్రల్ కాంట్రాక్ట్ వద్దన్నట్లు విలియమ్సన్ చెప్పాడు.

**కేన్ మామ మనకు బాగా దగ్గరే :** విలియమ్సన్ క్రికెట్ లో జెంటిల్ మన్. 2015 ప్రపంచ కప్ ఫైనల్లో కప్ అందినట్లే అంది చేజారినా అతడు అత్యంత కూల్ గా కనిపించాడు. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున అతడు అత్యంత నిలకడగా ఆడాడు. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కు ప్రాతినిధ్యం వహించాడు.

# నీరజ్ చోప్రాకు స్వర్ణ పతకం..



టోక్యో ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత, భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పావో నుర్మి గేమ్స్‌లో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. ఫిన్‌లాండ్‌లో జరిగిన టోర్నీలో జావెలిన్‌ను ఏకంగా 85.97 మీటర్లు విసిరి సత్తా చాటారు. ఎనిమిది మంది అథ్లెట్లు పాల్గన్న ఈ ఈవెంట్‌లో తన మూడో ప్రయత్నంలో నీరజ్ 85.97 మీటర్ల త్రోతో గోల్డ్ మెడల్ దక్కించుకున్నారు. ఇక నీరజ్‌కు ఈ సీజన్‌లో ఇది మూడో ఈవెంట్. గాయం బారిన పడకూడదనే ముందు జాగ్రత్త కారణంగా గత నెలలో చెకియాలో జరిగిన ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్స్ మీట్‌కు అతడు దూరమయ్యాడు. కాగా, పారిస్ ఒలింపిక్స్ ముందు నీరజ్ ప్రదర్శన మరోసారి పతకంపై భారత్ ఆశలను పెంచేసింది.

# డికాక్ ధనా ధన్..

## అమెరికాపై 18పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా గెలుపు



ఆంటిగ్వా: టి20 ప్రపంచకప్ సూపర్-8లో దక్షిణాఫ్రికా జట్టు బోణీకొట్టింది. అమెరికాతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 18పరుగుల తేడాతో గెలిచింది. తొలుత ఓపెనర్ డికాక్(74) అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ మార్‌క్రమ్(46), క్లాసెన్(36నాటౌట్), స్టబ్స్(20నాటౌట్) రాణించడంతో దక్షిణాఫ్రికా జట్టు 4వికెట్ల నష్టానికి 194పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అమెరికా జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 6వికెట్లు కోల్పోయి 176పరుగులే చేసింది. తొలుత దక్షిణాఫ్రికాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్, వికెట్ కీపర్ డికాక్(74) రాణించినా.. మరో బ్యాటర్ రోడ్రిగ్స్(11) నిరాశపరిచాడు. దీంతో సఫారీ జట్టు 16పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత మార్‌క్రమ్‌తో కలిసి డికాక్ 2వ వికెట్‌కు 110పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ ఔటయ్యాక దక్షిణాఫ్రికాను క్లాసెన్, స్టబ్ ఆదుకున్నారు. వీరిద్దరూ చివర్లో చెలరేగి ఆడడంతో ఆ జట్టు 194పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. అమెరికా బౌలర్లు నేత్రావాల్కర్, హర్మీత్ సింగ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో అమెరికా ఓపెనర్ టేలర్(24)కి తోడు గౌస్(80నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించాడు. చివర్లో హర్మీత్ సింగ్(38) బ్యాట్ ఝుళిపించినా.. చివరి రెండు ఓవర్లను దక్షిణాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా వేయడంలో దక్షిణాఫ్రికాకు విజయం దక్కింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డికాక్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు%ా

%దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (సి)షాయన్ (బి)హర్మీత్ సింగ్ 74, హెండ్రిక్స్ (సి)ఆండర్సన్ (బి)నేత్రావాల్కర్ 11, మార్‌క్రమ్ (సి)అలీ ఖాన్ (బి)నేత్రావాల్కర్ 46, డేవిడ్ మిల్లర్ (సి అండ్ బి)హర్మీత్ సింగ్ 0, క్లాసెన్ (నాటౌట్) 36, స్టబ్స్ (నాటౌట్) 20, అదనం 7. (20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 194పరుగులు.

వికెట్ల పతనం: 1/16, 2/126, 3/126, 4/141

బౌలింగ్: నేత్రావాల్కర్ 4-0-21-2, అలీ ఖాన్ 4-0-45-0, జోష్‌దీప్ సింగ్ 2-0-36-0, హర్మీత్ సింగ్ 3-0-29-0, స్టీవెన్ టేలర్ 2-0-21-0, ఆండర్సన్ 1-0-17-0

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com